క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

నల్లగొండ టౌన్: ప్రెస్‌క్లబ్ అడహక్ కమిటీని గురువారం నల్లగొండలోని టీఎన్‌జీఓస్ భవన్‌లో జర్నలిస్టు ఫయీముద్దీన్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా పులిమామిడి మహేందర్‌రెడ్డి, కార్యదర్శిగా గాదె రమేష్, గౌరవ అధ్యక్షులుగా ఫయీముద్దీన్, కోటగిరి దైవాదీనం, గార్లపాటి కృష్ణారెడ్డి, గుండగోని జయశంకర్, ఏచూరి భాస్కర్, ఉపాధ్యక్షులు గాశేషు, కిరణ్‌రెడ్డి, రామకృష్ణ, రవిశంకర్, అశ్వాక్ అహ్మద్, రెడ్డిపల్లి యాదగిరి, జూలకంటి అశోక్‌రెడ్డిలతోపాటు జిల్లా కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులు, సాంస్కృతిక విభాగం కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

8న మెగా వైద్యశిబిరం

నల్లగొండ: పట్టణంలోని అలకాపురి కాలనీలో ఈ నెల 8న రివర్ నిమ్స్ ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుడు గూడెపు ప్రసాద్, కాలనీ అధ్యక్షుడు వల్లపురెడ్డి కోటిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో షుగర్, గుండె, ఊపిరితిత్తులు, నరాలు, మెదడు, కిడ్నీ, లివర్, కీళ్ల, గ్యాస్ట్రిక్ సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేస్తారన్నారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేస్తారని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనేవారు 9912315368 నంబర్‌కు ఫోన్ చేసి పేరు నమోదు చేయించుకోవాలన్నారు.

మదర్ థెరిస్సాకు నివాళి

నల్లగొండ: మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని నిర్మల హృదయభవన్‌లో మదర్ థెరిస్సా చిత్రపటానికి డీఎస్పీ శివరాంరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ పాల్గొని మాట్లాడుతూ నిర్మల హృదయ్ భవనానికి సంవత్సరానికి ఆరు బస్తాల బియ్యం ఇస్తానని హామీ ఇచ్చారు. వేణుగోపాల్, కట్ట వెంకట్‌రెడ్డి, సందీప్, పెరిక గోపాల్, రాజరత్నం, కరణ్‌జయరాజ్‌లు పాల్గొని బెడ్‌షీట్లు అందజేశారు. ఆలిండియా మైనార్టీ క్రిస్టియన్ పొలిటికల్ సెక్రటరీ శౌరయ్య, రవి, అష్రఫ్, హైమద్ పాల్గొన్నారు.

షూ, టై, బెల్ట్‌లు అందజేత

చిట్యాల: మండలంలోని పిట్టంపల్లి యూపీఎస్‌లో గురువారం ఆ గ్రామానికి చెందిన సామ మహేందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి పది వేల రూపాయలతో ఏర్పాటు చేసిన షూ, టై, బెల్టులు, సాక్స్‌లను విద్యార్థులకు ఆ పాఠశాల హెచ్‌ఎం పంతంగి కరుణాకర్‌గౌడ్ అందజేశారు. ముందుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీసం బాబు, మాజీ ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, మోహన్‌రెడ్డి, ఉపేందర్, ఉపాధ్యాయులు జయంతిమాల, దయాకర్, సంపూర్ణ, అంగవాడీ టీచర్ పరమేశ్వరి పాల్గొన్నారు.

పలకలు, నోట్‌బుక్స్..

నల్లగొండ రూరల్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని ఆర్జాల బావి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం భక్తాంజనేయ సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలబాలికలకు పలకలు, నోటు బుక్‌లు, పెన్సిళ్లు అందజేశారు. భక్తాంజనేయ సేవా సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసశర్మ, రుద్రాక్షి నర్సింహ, సైదులు, సరిత, బేగం, సైదమ్మ పాల్గొన్నారు.

కొబ్బరికాయల వేలం పాట

నార్కట్‌పల్లి : ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని చెర్వుగట్టు ఆలయానికి వెళ్లే ఆర్చ్ సమీపంలో కొబ్బరికాయలు ఏడాది పాటు విక్రయించుకునేందుకు గురువారం గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిక్కుల శ్రీనివాస్ బహిరంగ వేలంలో రూ.60 లక్షల 60 వేలకు వేలం పాట దక్కించుకున్నారు. గత ఏడాది వేలం పాటలో రూ.49 లక్షలకు దక్కిచుకున్న వ్యక్తి నేటికి రూ.13 లక్షలు బకాయిలు ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై ఇన్‌చార్జ్ ఎంపీడీఓను వివరణ కోరగా.. గతంలో వేలం దక్కించుకున్న వ్యక్తికి నోటీసులు జారీ చేసినా స్పందించలేదన్నారు.

భూ దాతకు సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

మునుగోడు: మండలంలోని జక్కలగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి ఆ గ్రామానికి చెందిన రావుల శ్రీనుగౌడ్ రెండు గుంటల భూమిని దానం చేశారు. గురువారం ఆయనను ఆ గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.

పండ్లు, బ్రెడ్ పంపిణీ

నకిరేకల్ : తెలంగాణ ఉద్యమ నాయకుడు, ఎస్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సందినేని వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా నకిరేకల్ మండలం తాటికల్ లయన్స్ వృద్ధాశ్రమంలో గురువారం పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. జిల్లా సంపత్‌కుమార్, సందీప్, సాయి, వంశీ, గోపి, ఉమేష్, మణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



రామగిరి(నల్లగొండ): ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న డీఎస్పీ శివరాంరెడ్డి



నల్లగొండ టౌన్: పెన్షనర్స్ భవన్‌లో..

నల్లగొండ రూరల్: మహాత్మా గాంధీ యూనివర్సిటీలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అరుణ ప్రియ, నర్సింహ, ఆనంద్, అనిత, ప్రేమ్‌సాగర్, హైమవతి, జ్యోతి, తిరుమల, ఉపేందర్‌రెడ్డి, మచ్చేందర్ పాల్గొన్నారు.

పెన్షనర్స్ భవన్‌లో సర్వేపల్లి జయంతి

నల్లగొండ టౌన్: డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను పెన్షనర్స్ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 11 మంది రిటైర్డ్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మోహన్‌రావు, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదా వాసుదేవ్, జెల్లా పుల్లయ్య, జి.సుధాకర్, రవిప్రసాద్, శేషారెడ్డి, ఆంజనేయులు, రంగయ్య, ముత్యాల కిష్టయ్య, పి.రమేష్, హుస్సేన్, ఆజాం అలీ, భిక్షం, వెంగళరావు, బొల్లేటి ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, రఘునాథం, వెంకటయ్య, మేరెడ్డి యాదగిరిరెడ్డి, పాండురంగం, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. అదేవిధంగా విపస్య స్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ గోపాల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాలలో..

రామగిరి(నల్లగొండ): సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నల్లగొండ ఎన్జీ కాలేజీలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డా.జి.ఉపేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ పరంగి రవి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ జి.భాగ్యలక్ష్మి, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎన్.కోటయ్య, వెంకటరెడ్డి, ఏ.మల్లేశం, అనిల్ కుమార్, సావిత్రి పాల్గొన్నారు.

బాలికల జూనియర్ కాలేజీలో..

నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రిన్సిపాల్ సుధారాణి, వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ ఓరుగంటి కరుణపరమేష్, గుండా రమేష్, భవాని, సురేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కనగల్ మండల పరిధిలోని చినమాదారం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పద్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేప నరేందర్‌రెడ్డి, పల్‌రెడ్డి రాంరెడ్డి, ఎజాజ్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మధు, రమేష్‌రెడ్డి, ఇందురాణి, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

తిప్పర్తి : డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిప్పర్తి మండలంలోని రాజుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలను ప్రభుత్వం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసింది.ఈ సందర్భంగా గురువారం రాజుపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాలలో ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు దామెర్ల వెంకయ్య, లక్ష్మీనారాయణ, ఎండీ అజార్, నూనె వెంకటేశ్వర్లు, శ్రీధర్, మోర మంగ తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి : తుంగతుర్తి పాఠశాలలో ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న విద్యార్థినులు



శాలిగౌరారంలో..



కనగల్ : చినమాదారం పాఠశాలలో..

ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు

నకిరేకల్ : విద్యార్థులకు అన్నింటా ఆదర్శంగా ఉంటూ, నిశిత బోధనతో ప్రభావితం చేసే ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య అన్నారు. నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతి వంటి అత్యున్నత స్థానానికి ఎదిగిన మహనీయుడు సర్వేపల్లి అని కొనియాడారు. ఈ సందర్భంగా విశ్రాంత హిందీ పండిట్ సత్తిరెడ్డిని సన్మానించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగాం అధికారి హరిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రవీణ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్, నర్సింహాచారి, శ్రీను, ఉపేందర్, సతీష్, సిబ్బంది వెంకన్న, సయ్యద్ సుదర్శన్ కార్తీక్ పాల్గొన్నారు.

అదేవిధంగా నకిరేకల్‌లోని మాస్టర్ మైండ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ప్రిన్సిపాల్ కనుకుంట్ల సునీత, ఉపాధ్యాయులు అనూష, స్వప్న, ప్రశాంతి, ఆఫ్రీన్, శ్రీను, మురళి, వీరస్వామి, కృష్ణ, భవాని తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి, చిట్యాల, పిట్టంపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. హెచ్‌ఎంలు కరుణాకర్‌రెడ్డి, జానకి, పంతంగి కరుణాకర్‌గౌడ్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం పెరుమాళ్ళ ఆనంద్, పాఠశాల పూర్వ విద్యార్థులు సాగర్ల నరేష్, మేడి హరికృష్ణ, నర్రా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కేతేపల్లి: మండల కేంద్రంలోపాటు భీమారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమారంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. కేతేపల్లిలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్‌ఎంలు వై.నర్సిరెడ్డి, కె.భిక్షమయ్య, ఉపాధ్యాయులు లింగయ్య, జానకిరెడ్డి, రమేష్, జి.వెంకటేశ్వర్లు, శివయ్య, శ్రీధర్, శేఖర్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో హెచ్‌ఎంలు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి సన్మానించారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: మండలంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో 1986–87 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ఆ బ్యాచ్ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూర్వ విద్యార్థులు జమ్ము రమేష్, జోగు శ్రీను, బొడ్డు యాదగిరి, బండారు యాదగిరి, భువనగిరి యాదగిరి, చిల్లంశెట్టి శ్రీనివాసులు, కర్నాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వెల్మకన్నెలో..

చండూరు : గట్టుప్పల్ మండల పరిధిలోని వెలమకన్నె జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సుభాష్ చందర్‌తోపాటు ఉపాధ్యాయులను ఆ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ భీమనపల్లి పారిజాత, ఉపాధ్యాయులు లింగయ్య, దేవదాసు వాచాశ్రుత, మల్లయ్య, బేగం, మల్లేష్, పరమేష్, సుమ, మహేష్, వెంకట్‌రెడ్డి, శంకర్, నాయకులు రావుల రమేష్, టేకుమట్ల శ్రీరాములు, భీమనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు అయితగోని పాండరయ్య, ఝాన్సీ, ఉదావత్ లచ్చిరాం, వై.మంజులత, కొండా శ్రీనివాస్, అమీనా, రామకృష్ణ, యాదయ్య, వసంత, రాజ్యలక్ష్మీ, రేణుక, అనూష, గోదాదేవి, మహేష్, బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



తిప్పర్తి : రాజుపేటలో ఉత్తమ ఉపాధ్యాయురాలు సుశీలను సన్మానిస్తున్న విద్యార్థులు



గట్టుప్పల్ మండలం వెల్మకన్నె పాఠశాలలో..



కేతేపల్లి : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీడీఓ



కట్టంగూర్ : సాందీపని పాఠశాలలో..



మర్రిగూడ : గాయత్రి పాఠశాలలో..



రామగిరి(నల్లగొండ): రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎన్జీ కళాశాల సిబ్బంది



నకిరేకల్ : విశ్రాంత ఉపాధ్యాయుడు సత్తిరెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు



చిట్యాల: వట్టిమర్తిలో గురుపూజ దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



నకిరేకల్ : రాధాకృష్ణన్‌కు చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధ్యాపకులు

రుణ మాఫీ సర్వే

చండూరు : మండలంలోని దోనిపాముల గ్రామంలో గురువారం ఇన్‌చార్జ్ ఏఓ భూతరాజు నాగార్జున ఆధ్వర్యంలో రేషన్ కార్డు లేని కారణంగా రుణమాఫీ కానీ రైతుల సర్వే నిర్వహించారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే యాప్‌లో కుటుంబ సభ్యుల వివరాలతోపాటు ఫొటోను అప్‌లోడ్ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ పద్మజ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి : మండలంలోని శాపల్లి గ్రామ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం అఖండం జ్యోతి ప్రత్యేక పూజను ఆలయ ప్రధాన అర్చకుడు కారంపూడి నరసింహాచార్యులు నిర్వహించారు. పూర్వకాలం నుంచి 41 రోజులు ఆంజనేయస్వామి ఆలయంలో అఖండ దీపం వెలిగించి చివరి రోజున అఖండ జ్యోతికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఇలా చేయడం వల్ల గ్రామానికి చెడు పోతుందని నమ్మకం. ఈ కార్యక్రమంలో నిమ్మనగోటి వెంకన్న, ముకుందం, గోలి సాగర్‌రెడ్డి, డాక్టర్ నర్సయ్య, చంద్రయ్య, యాదిరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

మునుగోడు : డిండి ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ అమోదించడంతోపాటు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం మునుగోడులో సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. సీపీఎం మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, యాసరాని శ్రీను, సాగర్ల మల్లేష్, కట్ట లింగస్వామి, గోదాల యశ్వంత్ రెడ్డి, కె.మల్లేష్, రేవెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కనగల్ : ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పద్మకు ఎలక్ట్రీషియన్ల సంఘం మండల అధ్యక్షుడు మండలి పరమేష్, ఎలక్ట్రీషియన్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ ఎంతో ప్రమాదకరమైన వృత్తిలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న తమకు ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మునుగోడు: తోటి డ్రైవర్ అనారోగ్యంతో మృతి చెందగా అతడి కుటుంబాన్ని ఆదుకునేందుకు డ్రైవర్లు చందాలు వేసుకుని ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. కొంపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సూర వెంకన్న అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం జరిగిన దశదిన కర్మకు మునుగోడు లారీ అసోసియేషన్ ఓనర్లు, డ్రైవర్లు హాజరై వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి రూ. 31వేల ఆర్థికసాయం అందజేశారు.

విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

శాలిగౌరారం: విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. వల్లాల గ్రామంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. పంచాయతీ, వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. అనంతరం వైద్య, అంగన్‌వాడీ, పంచాయతీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

మర్రిగూడ : రాంరెడ్డిపల్లి గ్రామంలో ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, గ్రామ ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి నజీరా, హెచ్‌ఎం బాడిగ అంజయ్య పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నకిరేకల్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా నకిరేకల్ మండలంలోని తాటికల్ గ్రామంలో కాంగ్రెస్ నేత దైద రవీందర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తులకు, చిన్నారులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అశోక్, రాము, లక్ష్మణ్, శ్రవణ్, నవీన్, పెద్దులు, వెంకటేశ్వర్లు, యాదగిరి, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

చిట్యాల: పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా కృషి చేయాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజలకు గురువారం మట్టి వినాయకుడి విగ్రహాలను మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగకు మట్టి వినాయకుడి విగ్రహాలకు పూజలు చేసి పర్యావరణ సమతుల్యతకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



నకిరేకల్ : తాటికల్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న దైద రవీందర్

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్ : జిల్లాలోని సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కేవీపీఎస్ ప్రతినిధులు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పరిశుభ్రత లేకుండా పోయిందని, సరైన మౌలిక సదుపాయాలు లేవని, నాణ్యమైన ఆహారం అందించడం లేదన్నారు. విద్యార్థులకు అవసరమైన దుస్తులు, బెడ్‌షీట్లు, నోటు పుస్తకాలు, పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, అధ్యక్షుడు కొండేటి శ్రీను, పరుశరాములు, బొట్టు శివకుమార్, గాదె నర్సింహ, రవీందర్‌కుమార్, కృష్ణ ఉన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నల్లగొండ క్రైం: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డుకు అడ్డంగా వినాయక మండపాలను ఏర్పాటు చేయవద్దని సూచించారు. ముందస్తుగానే మండపాల ఏర్పాటు సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేస్తే సంబంధిత యజమాని అనుమతి తీసుకోవాలన్నారు. డీజేలకు అనుమతి లేదని, సౌండ్ బాక్సులకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సందీప్‌రెడ్డి, శంకర్, సైదులు, సురేష్, వార్డు కౌన్సిలర్లు సమ్మద్, అభిమన్యు శ్రీను, పూజిత శ్రీను, నాగిరెడ్డి, బాబా, గణేశ్, సంపత్, హశం, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ సైదులు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి విగ్రహం వద్ద ఒక వలంటీర్‌ను ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, శాంతి కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.



నల్లగొండ క్రైం: ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సీఐ రాజశేఖర్‌రెడ్డి

కేతేపల్లి: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కేతేపల్లి ఎస్ఐ శివతేజ తెలిపారు. మండలంలోని గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో గురువారం కేతేపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

త్రిపుర గవర్నర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ: జిల్లా కేంద్రానికి వచ్చిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని గురువారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ కలిశారు. గవర్నర్‌కు బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. వారివెంట స్థానిక నాయకులు ఉన్నారు.



గవర్నర్‌కు బొకే అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ధర్నా

శాలిగౌరారం: మండలంలోని తక్కెళ్లపహాడ్‌లో నిర్మించి డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలను ఎంపిక చేసిన లబ్ధిదారులకు అందజేయాలని గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను అందించేందుకు 9 అక్టోబర్ 2023న స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు. కానీ నేటి వరకు లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ చర్యలు తీసుకుని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించి న్యాయం చేయలని కోరారు. అనంతరం తహసీల్దార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు.



ధర్నా నిర్వహిస్తున్న గ్రామస్తులు

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

నల్లగొండ టూటౌన్: ఆదివాసి మహిళపై అత్యాచారం చేసిన జైనూర్‌కు చెందిన మగ్దూంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెల్ల కాశమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిందితుడిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో శారద, స్వాతి, పద్మ, రాజమ్మ, నాగేశ్వరి, భవాని, భద్రమ్మ పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు చేయూత

నకిరేకల్ : సూర్యాపేటలో ఇటీవల ఓ భర్త తన భార్యను హత్య చేయడంతో అనాథలుగా మారిన ముగ్గురు పిల్లలు వారి అమ్మమ్మ తాతయ్య దాసోజు వీరయ్య–రాములమ్మ స్వగ్రామమైన నకిరేకల్ మండలం కడపర్తిలో ఉంటున్నారు. దీంతో గురువారం నకిరేకల్ లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి నాలుగు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేర నరేష్, కర్నాటి నరేష్, 9 నెట్ నరేందర్, శ్రీకాంత్, రాజు, వెంకటరత్నం, వెంకన్న, ఉమ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బాసట

కేతేపల్లి: మండలంలోని భీమారం గ్రామంలో నిరుపేద వృద్ధ మహిళ చేడుపల్లి లచ్చమ్మ ఇటీవల కాలుజారి కింద పడడంతో నడుము విరిగి మంచానికే పరిమితమైంది. మహిళ దీనస్థితి తెలుసుకున్న మాజీ సర్పంచ్ బడుగుల కవితనరేందర్‌యాదవ్ గురువారం బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సుక్క వినయ్‌సాగర్, ఆదాము, రెమడాల విజయ్, శ్యామల, శైలజ పాల్గొన్నారు.



నకిరేకల్ : సరుకులు, నగదు అందజేస్తున్న లిటిల్ సోల్జర్స్ సంస్థ ప్రతినిధులు